


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం 10 మార్చి 2025 3 పేజీలు



# ప్రభుత్వాసుపత్రిలో డైట్ కాంట్రాక్టర్
# ఆడిందే ఆట..!




- మెనూకు తిలోధకాలిచ్చి అందరికి ఒకే భోజనం
- రోగులకు సరియైన ప్రొటీన్లు అందకపోతే బాధ్యులెవరు
- డైట్ నిర్వహణను పట్టించుకొని అధికారులు

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రం,బాన్సువాడ,ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో డైట్ కాంట్రాక్టర్లది ఆడిందే ఆట...పాడిందే పాట అన్న చందంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. రోగులకు ఆసుపత్రిలోనే వండి వడ్డించాల్సిన అవసరం ఉంది. స్టీల్ ప్లేట్లకు బదులుగా పేపర్ ప్లేట్లలో రోగులకు భోజనాలు పెడుతున్నారు. వివిధ రకాల వ్యాదులతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారికి ఆయా రోగాలను బట్టి మెనూ అందించాల్సింది పోయి అందరికి ఒకే మెనూ అందిస్తూ డబ్బులు మిగుల్చుకుంటున్నారు. అంతేకాకుండా వంట కోసం నాసిరకం సరుకులు వాడటం వల్ల భోజనం క్వాలిటీ, రుచి అంతంత మాత్రమే ఉంటాయని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం అడ్మిట్ అయ్యే రోగికి, రోగి సహాయకులకు భోజనం అందించడం కోసం డైట్ కాంట్రాక్టర్‌ను నియమించారు. ఈ కాంట్రాక్టర్ ఆసుపత్రి ఆవరణలో వంట చేసి మెనూ ప్రకారం రోగులకు భోజనం అందించవలసి ఉంటుంది. మెనూలో గర్భిణులకు, బాలింతలకు, టిబి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు, షుగర్ పేషేంట్లకు, పిల్లలకు, గుండె సంబంధ వ్యాధిగ్రస్థులకు డ్యూటీ డాక్టర్లకు వేరు వేరుగా డైట్ అందించాలి. అయితే డైట్ నిర్వహణ బాధ్యతలు (మిగతా 2లో)



### జాతీయ మెగా లోక్ అదాలత్ లో
## 2274 కేసులు పరిష్కరించేందుకు కృషి చేశాం
### - జిల్లా ఎస్పీ సింధు శర్మ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా కామారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్ కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు 257, డ్రంక్ అండ్ డ్రైవ్, యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 1797, ఈపెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన తదితర పెట్టి కేసులు 220. మొత్తం కేసులు 2274 పరిష్కరించబడినాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయి అనీ ఎస్పీ సింధు శర్మ తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను సిబ్బందిని ఎస్పీ సింధు శర్మ అభినందించారు.

### కార్యకర్తలకు అండగా
## బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది
### -మాజీ ఎమ్మెల్యే సురేందర్



**సూర్య,లింగంపేట్**

కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ఉంటుందని ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు.లింగంపేట్ మండలంలోని బానాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఆల్ల (మిగతా 2లో)

### చక్రస్థానంతో ముగిసిన
## దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు..
- పాల్గొన్న వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండలంలో తిమ్మాపూర్ గ్రామంలో వెలిసినటువంటి తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థాన దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రోజు చక్రస్థానంతో ఘనంగా ముగిశాయి. ఉమ్మడి జిలాల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగుతున్నటువంటి తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరిగాయి. అంకురార్పణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు చక్రస్థానముతో ముగిశాయి. మాడవీధుల్లో శ్రీవారు భక్తులకు దర్శనంతో





కనువిందు చేసి లక్ష్మీ గోదాదేవి వెంకటేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండగ తో వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవాలు జరిగాయి. కలియుగ దైవం శ్రీనివాసుని తేజస్సుని చూడడానికి మండలంలోని గ్రామాలు మాత్రమే కాకుండా సరిహద్దు మహారాష్ట్ర, కర్ణాటక నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వేద పండితుల మధ్యన ప్రత్యేక పూజలు నిర్వహించి చివరగా చక్రస్థానాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలుగా (మిగతా 2లో)

# ప్రభుత్వాసుపత్రిలో డైట్ కాంట్రాక్టర్ ఆడిందే ఆట....!

(మొదటి పేజి తరువాయి)

చేపట్టిన కాంట్రాక్టర్ బయట క్యాటరింగ్ చేపించి ఆసుపత్రికి సప్లయ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒకే రకమైన భోజనం అన్ని రకాల రోగులకు అందించడంతో హై ప్రొటీన్ అవసరమున్న రోగులు సరిపడా ప్రొటీన్ అందక



తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్టీల్ ప్లేట్లకు బదులుగా రసాయణాలతో మిలితమైన పేపర్ ప్లేట్లను వాడి పర్యావరణానికి బంగం కలిగిస్తున్నాడని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా బయట శుచి శుభ్రత లేకుండా వంటకాలను సప్లయ్ చేసే క్రమంలో ఆహారం కలుషితమై వాటిని తిన్న రోగులు అస్వస్థతకు గురైతే బాధ్యులెవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాంట్రాక్టర్ ఇంత ఇష్టారాజ్యం గా డైట్ సప్లయ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. ఇప్పటికైనా జిల్లా స్థాయి




అధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్టర్ మెనూ ప్రకారం భోజనం రోగులకు అందించేలా చుడాలని, ఆసుపత్రి ఆవరణలోనే వంట చేయాలని, పర్యావరణానికి బంగం కలిగించేలా వ్యవహరిస్తే తగు చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## రాజంపేటలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్..

సూర్య రాజంపేట



సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సి.ఐ సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి ఎస్పీ ఆదేశాలతో రాజంపేట మండల కేంద్రంలో పోలీసులు, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలు భయపడకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎస్.ఐ పుష్పరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైజ్ఞానిక యాత్రకు వెళ్లిన విద్యార్థులు

సూర్య రెంజల్

వైజ్ఞానిక విహారయాత్ర లో భాగంగా మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ రెంజల్ విద్యార్థులు తరలి వెళ్లారు. గత రెండు రోజుల నుండి పాఠశాలలోని విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర రాజధాని లో గల ఐఐటి హైదరాబాద్, ఆచార్య ఎన్ జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ పోలీస్ అకాడమీ, నెహ్రూ జూలాజికల్ పార్క్, రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టు, గోల్కొండ ఇతర ప్రదేశాలను విద్యార్థులు తిలకించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సొంత నిధుల నుండి విద్యార్థులకు విహారయాత్రకు తీసుక వెళ్లినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు. విహారయాత్రలో విద్యార్థులకు టిఫిన్ భోజనం ఇతర సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. వెళ్లిన వారిలో ఉపాధ్యాయులు భూమయ్యప్ప, గంగాధర్, సుధాకర్, అరుణ్, గంగాధర్, నాందేవ్, కిషోర్, శేఖర్, జగదీష్, ముత్తయ్య, నరేందర్ లక్ష్మణ్ విద్యార్థినీ,విద్యార్థులు ఉన్నారు.

## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 9 వర్ధంతి సభ

సూర్య రెంజల్



తెలుగు రాష్ట్రాలను ముందుండి నడిపించిన మహనీయుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సంతాప సభను నిర్వహించినట్లు సిపిఐ ఎంఎల్ నాయకులు తెలిపారు. ఆదివారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రవన్న రైతుల, బీడీ కార్మికుల, కర్షకుల కోసం ఎన్నో పోరాటాలను చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడిపి నాగన్న, పార్వతి రాజేశ్వర్, మండల అధ్యక్ష ,కార్యదర్శులు ఒడ్డెన్న, నసీర్, నాయకులు పెద్దలు, సంతోష్, పోశెట్టి, లక్ష్మణ్, పోశెట్టి, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సూర్య- బిక్కనూర్




విద్యుత్ వినియోగదారులు ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో నిర్వహించే విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలు ఉంటే వివరించాలని, విద్యుత్ ఏఈ సంకీర్త్ చెప్పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సూర్య- బిక్కనూర్



మండలంలోని మోటాట్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గంధం బిక్షపతి కుమార్తె వివాహం మండలంలోని తిప్పాపూర్ రెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట తిప్పాపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వంగేటి నర్సారెడ్డి, మోటాటి రాజిరెడ్డి, ఇల్లందుల ప్రభాకర్, కమలాకర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఆంజనేయ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

సూర్య మాక్లూర్



మండలంలోని గుంజిలి గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణలో అభయాంజనేయ స్వామి 12 అడుగుల విగ్రహ ఏర్పాటుకు బుధవారం డార్లింగ్ బాయ్స్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు.గ్రామానికి చెందిన డార్లింగ్ బాయ్స్ యూత్ సహకారంతో విగ్రహ ఏర్పాటు జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు పొల్ల హరీష్,ఉపాధ్యక్షుడు గుణవర్ధన్,యూత్ సభ్యులు శేఖర్, సుమన్,సాయి, సందీప్, ప్రసాద్, అజయ్,వెంకట్రావ్,గ్రామ పెద్దలు గంగాధర్,డీలర్ శివరామకృష్ణ,శ్రీనివాస్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి 26 వార్షికోత్సవ వేడుకలు

- పంచామృత అభిషేకము హారతి తో పాల్గొన్న ఆడపడుచులు

సూర్య బాల్కొండ:



బాల్కొండ మండలం వన్నెల్ బీ గ్రామంలో శుక్రవారం నుంచి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలోభక్తిశ్రద్ధలతో కుంకు మార్చన గ్రామ వైదిక పురోహితులు వేద పండితులు ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామికి అభిషేకం,అంకు రార్పణ, మండప అర్చన, బలిహరణం నిర్వహించమని పురోహితులు ఆచార్య అనిల్ అగోళం అన్నారు. అలాగే ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉదయం స్వామివారికి అలంకరణ పంచామృత అభిషేకము హారతి కళ్యాణం ఉత్సవం,అన్న సత్రము రాత్రి రథోత్సవ, ఏకాంత సేవా,కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పూజారి ఆచార్య అనిల్ అగోళం వీడిసి సభ్యులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో వెంకటేశ్వర స్వామి భక్తులు,పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది

(మొదటి పేజి తరువాయి)

బాలయ్య గత 2 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఆదివారం మాజీ ఎమ్మెల్యే సురేందర్ బాణాపూర్ గ్రామానికి వెళ్లి ఆల్ల బాలయ్య కుటుంబానికి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేసి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడోద్దని అండగా నేనుంటానని భరోసా ఇచ్చారు.వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## చక్రస్థానంతో ముగిసిన దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు..

(మొదటి పేజి తరువాయి)

ఉన్నటువంటి పోచారం శ్రీనివాస్ రెడ్డి, శంభు రెడ్డి ఈ మహోత్తర కార్యక్రమంలో ఐదు రోజుల నుండి దగ్గరుండి ఈ బ్రహ్మోత్సవాలను వీక్షించారు. చివరగా చక్రస్థానాన్ని ఆలయ ధర్మకర్తలు పుష్కరిలో పుణ్య స్నానాలను పవిత్ర స్నానంతో ఆచరించారు. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి తన అనుచరులతో పెద్ద ఎత్తున ఆలయ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం తో పాటు భజనలు, కీర్తనలతో చుట్టుపక్కల ప్రాంగణం భక్త పారవశంతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోచారం సురేందర్ రెడ్డి, నర్సారాజు, అప్పారావు ఆలయ కమిటీ మేనేజర్ విట్టల్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్య,లింగంపేట్

స్నేహానికన్న మిన్న లోకాన ఏది లేదురా అనే పాటను నిజం చేశారు. పోల్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు.కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-2009 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.16 సంవత్సరాల తర్వాత పదవ తరగతి విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాల పోల్కంపేట్ గ్రామంలో నిర్వహించిన గెట్ టుగెదర్ లో కలుసుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మాణిక్య రెడ్డి,మంజుల, పద్మ,రవీందర్,దామోదర్ లకు శాలువలు కప్పి ఘనంగా సత్కరించి మేమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయులు మాణిక్య రెడ్డి మాట్లాడుతూ 16 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులతో కలుసుకోవడం సంతోషంగా ఉందని క్రమశిక్షణతో కూడిన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించిన విద్య క్రమశిక్షణ వలన మేము ఈ స్థాయిలో ఉన్నామని విద్యార్థులు పేర్కొన్నారు. వారు పదవ తరగతిలో జరిగిన మధురాను జ్ఞాపకాలను గుర్తుచేస్తూ గెట్ టుగెదర్ ను ఆట పాటలతో ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివిటి సామ్రాట్,అజయ్ గౌడ్,ఎల్లయ్య,తలారి శ్రీనివాస్,మోహన్, చింతకుంట శ్రీనివాస్,ఆర్యారి రాజు,సురేందర్, సంతోష్,రాజలింగం,శ్రీలక్ష్మి,సుమలత,రేణుక పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు చేసిన సేవలు మరువలేనివి: సొసైటీ చైర్మన్

సూర్య- బిక్కనూర్



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 34 సంవత్సరాల క్రితం 10 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు రవీందర్ గౌడ్ చేసిన సేవలు మరువలేనివని, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలాగోని రాజా గౌడ్ చెప్పారు. ఆదివారం గ్రామానికి వచ్చిన రవీందర్ గౌడ్- లక్ష్మి దంపతులను సొసైటీ చైర్మన్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీందర్ గౌడ్ మార్గదర్శకంలో పాఠశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారని, ఆయన ఎంతోమందికి విద్యను బోధించి ప్రయోజకులను చేశారని చెప్పారు. అనంతరం తాను పాఠాలు బోధించిన పాఠశాల పరిసర ప్రాంతాలను రవీందర్ గౌడ్ దంపతులు సందర్శించి గత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నాడు. తన శిష్యరికంలో చదువుకున్న రాజా గౌడ్ రాజకీయంగా ఎదగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని రిటైర్డ్ ఉపాధ్యాయుడు చెప్పారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**సూర్య మాక్లూర్**

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డాక్టర్లు పేర్కొన్నారు.తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మాక్లూర్ మండల దాస్ నగర్ లో ప్రిన్సిపల్ డా.ధాత్రిక వెంకటేశ్వర రావు అధ్యక్షతన మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మెన్స్ ట్రువల్ హైజీన్ మరియు హెచ్ పీవి వ్యాక్సిన్ గురించి ఓబిజి సొసైటీ నిజామాబాద్ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్లు విద్యార్థుల్లో అవేర్నెస్ కలిగించారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లిశ్వరి మాట్లాడుతూ శారీరక దృఢత్వం కొరకు 'ఒబేసిటీ' తగ్గించు కొనుటకు వ్యాయామం తప్పని సరిగా చేయాలని తెలిపారు.డాక్టర్ కీర్తి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యవంతంగా అభివృద్ధి దిశలో పయనిస్తుందని (మహిళా శక్తి ని) విద్యార్థుల్లో అవేర్నెస్ కలిగించారు.అడాల్సెంట్ ఏజ్ లో విద్యార్థులు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో (బాలెన్స్ డైట్)వివరిస్తూ,శారీరక మానసిక ఆరోగ్యం ముఖ్యం అని తెలిపారు . మెన్స్ ట్రువల్ హైజీన్ గురించి డాక్టర్ రమ్య వివరిస్తూ, విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు.రక్తహీనత నివారణ కొరకు సరియైన పోషక పదార్థాలు తీసుకోవాలన్నారు. డాక్టర్ శైలజా మాట్లాడుతూ మహిళల్లో వచ్చే' సర్వైకల్ క్యాన్సర్ గురించి తెలుపుతూ, హెచ్ పివి వ్యాక్సిన్ తప్పకుండా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పల్ డా. ధాత్రిక వెంకటేశ్వరరావు,వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.సరిత, అధ్యాపకులు డా.లావణ్య,పి. వనమాల,కె.రజిత,లైబ్రేరియన్ పి.ప్రియాంక,హెల్త్ సూపర్ వైజర్ జి.రేఖ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## రాజంపేటలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్..

**సూర్య రాజంపేట**

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సి.ఐ సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి ఎస్పీ ఆదేశాలతో రాజంపేట మండల కేంద్రంలో పోలీసులు, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలు భయపడకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎస్.ఐ పుష్పరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైజ్ఞానిక యాత్రకు వెళ్లిన విద్యార్థులు

**సూర్య రెంజల్**

వైజ్ఞానిక విహారయాత్ర లో భాగంగా మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ రెంజల్ విద్యార్థులు తరలి వెళ్లారు. గత రెండు రోజుల నుండి పాఠశాలలోని విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర రాజధాని లో గల ఐఐటి హైదరాబాద్, ఆచార్య ఎన్ జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ పోలీస్ అకాడమీ, నెహ్రూ జూలాజికల్ పార్క్, రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టు, గోల్కొండ ఇతర ప్రదేశాలను విద్యార్థులు తిలకించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సొంత నిధుల నుండి విద్యార్థులకు విహారయాత్రకు తీసుక వెళ్లినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు. విహారయాత్రలో విద్యార్థులకు టిఫిన్ భోజనం ఇతర సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. వెళ్లిన వారిలో ఉపాధ్యాయులు భూమయ్యప్ప, గంగాధర్, సుధాకర్, అరుణ్, గంగాధర్, నాందేవ్, కిషోర్, శేఖర్, జగదీష్, ముత్తయ్య, నరేందర్ లక్ష్మణ్ విద్యార్థినీ,విద్యార్థులు ఉన్నారు.

## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 9 వర్ధంతి సభ

**సూర్య రెంజల్**

తెలుగు రాష్ట్రాలను ముందుండి నడిపిం చిన మహనీయుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సంతాప సభను నిర్వహించినట్లు సిపిఐ ఎంఎల్ నాయకులు తెలిపారు. ఆదివారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రవన్న రైతుల, బీడీ కార్మికుల, కర్షకుల కోసం ఎన్నో పోరాటాలను చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడిపి నాగన్న, పార్వతి రాజేశ్వర్, మండల అధ్యక్ష ,కార్యదర్శులు ఓడ్డెన్న, నసీర్, నాయకులు పెద్దలు, సంతోష్, పోశెట్టి, లక్ష్మణ్, పోశెట్టి, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుడు చేసిన సేవలు మరువలేనివి: సొసైటీ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 34 సంవత్సరాల క్రితం 10 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు రవీందర్ గౌడ్ చేసిన సేవలు మరువలేనివని, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలాగోని రాజా గౌడ్ చెప్పారు. ఆదివారం గ్రామానికి వచ్చిన రవీందర్ గౌడ్– లక్ష్మి దంపతులను సొసైటీ చైర్మన్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీందర్ గౌడ్ మార్గదర్శకంలో పాఠశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారని, ఆయన ఎంతోమందికి విద్యను బోధించి ప్రయోజకులను చేశారని చెప్పారు. అనంతరం తాను పాఠాలు బోధించిన పాఠశాల పరిసర ప్రాంతాలను రవీందర్ గౌడ్ దంపతులు సందర్శించి గత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నాడు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని మోటాట్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గంధం బిక్షపతి కుమార్తె వివాహం మండలంలోని తిప్పాపూర్ రెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట తిప్పాపూర్ సింగిల్ విండోస్ సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వంగేటి నర్సారెడ్డి, మోటాటి రాజిరెడ్డి, ఇల్లందుల ప్రభాకర్, కమలాకర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఆంజనేయ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

**సూర్య మాక్లూర్**

మండలంలోని గుంజిలి గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణలో అభయాంజనేయ స్వామి 12 అడుగుల విగ్రహ ఏర్పాటుకు బుధవారం డార్లింగ్ బాయ్స్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు.గ్రామానికీ చెందిన డార్లింగ్ బాయ్స్ యూత్ సహకారంతో విగ్రహ ఏర్పాటు జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు పాల్ధ హరీష్,ఉపాధ్యక్షుడు గుణవర్ధన్,యూత్ సభ్యులు శేఖర్, సుమన్,సాయి, సందీప్, ప్రసాద్, అజయ్,వెంకట్రావ్,గ్రామ పెద్దలు గంగాధర్,డీలర్ శివరామకృష్ణ,శ్రీనివాస్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి 26 వార్షికోత్సవ వేడుకలు

**- పంచామృత అభిషేకము హారతి తో పాల్గొన్న ఆడపడుచులు**

**సూర్య బాల్కొండ:**

బాల్కొండ మండలం వన్నెల్ బీ గ్రామంలో శుక్రవారం నుంచి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలోభక్తిశ్రద్ధలతో కుంకుమార్చన గ్రామ వైదిక పురోహితులు వేద పండితులు ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామికి అభిషేకం,అంకు రార్పణ, మండప అర్చన, బలిహరణం నిర్వహించమని పురోహితులు ఆచార్య అనిల్ అగోళం అన్నారు. అలాగే ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉదయం స్వామివారికి అలంకరణ పంచామృత అభిషేకము హారతి కళ్యాణం ఉత్సవం,అన్న సత్రము రాత్రి రథోత్సవ, ఏకాంత సేవా,కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పూజారి ఆచార్య అనిల్ అగోళం వీడిసి సభ్యులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో వెంకటేశ్వర స్వామి భక్తులు,పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**

విద్యుత్ వినియోగదారులు ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో నిర్వహించే విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలు ఉంటే వివరించాలని, విద్యుత్ ఏఈ సంకీర్త్ చెప్పారు. ఆదివారం అయన మాట్లాడుతూ మండల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

**సూర్య- బిక్కనూర్**

క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపారి భీమ్ రెడ్డి చెప్పారు. మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో జరుగుతున్న టిపిఎల్ క్రికెట్ పోటీలలో భాగంగా ఆదివారం సెమీ ఫైనల్స్ మ్యాచ్ లో మండలంలోని రామేశ్వర్ పల్లి జట్టు సెమీఫైనల్ కు చేరిన సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారుల నుండి తమ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు గ్రామాలలో క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ పోటీల నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు



## ఎంపీ అరవిందు నిజమాబాద్ జిల్లాకు ఎన్ని నిధులు తెచ్చారో చేప్పాలి - నుడా చెర్మన్ కేశవేణు

**సూర్య మోపాల్**

నిజమాబాద్ జిల్లాకు ఎంపీ అరవింద్ ఎన్ని నిధులు, ఎన్ని రైల్వే పనులు తీసుకచ్చారో చేప్పాలని అయన ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని నూడా ఛైర్మెన్ కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కేశ వేణు అన్నారు. జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఆదివారం అయన విలేకరులతో మాట్లాడారు. అరవింద్ ఎంపీ గా గెలవడమే మిరాకిల్ అని ఎద్దేవా చేశారు. మోడీ అవాలో గెలిచిన ఆయనకు మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై విమర్శలు చేసే ఆర్యత లేదన్నారు. గుత్పా, అలిసాగర్, తెలంగాణ యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, ఎన్నో పనులు సుదర్శన్ రెడ్డి చేసారని గుర్తు చేశారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. భైంసా అల్లర్లు ఇక్కడ చూపించి గత ఎన్నికల్లో బీజేపీ 28,సీట్లు గెలిచిందని వివరించారు.



## వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, మాజీ మున్సిపల్ చైర్మన్ , సొసైటీ వైస్ చైర్మన్.

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన తోటవార్ పద్మ కుమారుడు తోటవార్ ధన్ రాజ్ పల్లవి వివాహ వేడుకలను ఆదివారం పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ వివాహ వేడుకలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, బిక్కనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి తదితరులున్నారు...!

## కత్తితో దాడికి పాల్పడ్డ ఇద్దరికీ రిమాండ్

**సూర్య మాక్లూర్**

మండలంలోని అమ్రాద్ తండాలో రేషన్ డీలర్ జ్యోతిరామ్ అతని తమ్ముళ్లపై కత్తితో దాడి చేసిన కేతవత్ విక్రమ్,కేతావత్ పీర్సింగ్ లను ఆదివారం అదుపులోకి తీసుకొని దాడికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకొని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్ కీ పంపనైనందని,ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు అన్నదమ్ముల ఆరోగ్యం నిలకడగా ఉందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.